# బి. కృష్ణానాయక్

## పదవ తరగతి మోడల్ పేపర్లు

# సాంఘిక శాస్త్రం
# మోడల్ పేపర్ – 1
## (100 మార్కులు)
## తెలుగు మీడియం

BEST SOCIAL TEACHER

## సాంఘిక శాస్త్రం సమున్నతం



B. KRISHNA NAIK, M.A., B.Ed., SA, SS,
ZP BOYS HIGH SCHOOL
GALIVEEDU,
KADAPA
9492411307

www.bestsocialteacher.com

# BEST SOCIAL TEACHER WHATSAPP GROUP

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు నియమాలు

- అడ్మిన్ వాట్సాప్ నెంబరును 9492146689 మీ ఫోన్ కాంటాక్ట్స్ నందు సేవ్ చేసుకోండి. (మీకు అవసరమైన ముఖ్యమైన సందేహాల నివృత్తికొరకు మీకు వ్యక్తిగతంగా పంపే నిమిత్తం.)
- పాఠశాల సమయంలో బెస్ట్ సోషల్ టీచర్ గ్రూపులో పోస్టులు చేయరాదు.
- గ్రూపు సభ్యులతో గ్రూపులో వ్యక్తిగత చాటింగ్ చేయరాదు. కేవలం సబ్జక్టు అంశాలను మాత్రమే చర్చించాలి. అసంబద్ధ స్టిక్కర్లు, ఇమోజీలు, చేతి గుర్తులు పంపరాదు. (మీరు వ్యక్తిగత సెలవులో ఉన్నప్పటికీ పాఠశాల పనివేళలలో గ్రూపులో పోస్టింగ్స్ చేయరాదు)
- మన గ్రూపు సాంఘిక శాస్త్ర విషయచర్చకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో మాత్రమే ఏర్పరచబడినది. ఇతర సబ్జక్టులవారిని చేర్చమని కోరరాదు. చేర్చరాదు.
- గ్రూపులో చేరదలచుకున్నవారు అడ్మిన్ వాట్సాప్ నెంబరును తమ ఫోన్ కాంటాక్ట్ లలో సేవ్ చేసుకుని వారి వాట్సాపు నుండి మాత్రమే వారి వివరములను (పేరు, పనిచేసే పాఠశాల, మండలం, జిల్లా వాట్సాప్ నెంబరు) వాట్సాప్ సందేశం రూపంలో పంపవలెను.
- బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపులో యాడింగ్ రిక్వెస్టు పంపరాదు. మహిళా ఉపాధ్యాయులను వారి వ్యక్తిగత సమ్మతి లేకుండా గ్రూపులో చేర్చలేము.
- గ్రూపు సభ్యులందరూ తాము సబ్జక్టులో తయారు చేసిన లేదా సేకరించిన అంశములను గ్రూపు సభ్యులతో పంచుకోవాలి. కేవలం స్వీకర్తలుగా ఉండరాదు.
- గుడ్మార్నింగ్, పండుగ శుభాకాంక్షలు, వ్యక్తిగత ఫోటోలు వంటివి గ్రూపులో పంపరాదు.
- వ్యక్తిగత దూషణలకు దిగరాదు. వ్యర్ధ వాదనలు చేయరాదు.
- మీవంతుగా సబ్జెక్టు పరంగా మీ పాఠశాలలో చేసిన ఏ విషయమునైననూ పంచవచ్చు. సబ్జెక్టు విషయములు తప్ప ఇతర విషయములు ఏవీ పోస్టు చేయరాదు.
- యూనియన్ మెసేజ్లు, అడ్వర్టైజ్ మెంట్లు, మూఢనమ్మకాలు, దేవుని ఫోటోలు, మతపరమైన వాక్యములు, గ్రూపులో పంచరాదు. హేతు బద్ధమైన శాస్త్రీయమైన అంశాలు చర్చించాలి.
- సబ్జెక్టు సందేహములు మాత్రమే పోస్టు చేయవలెను. సబ్జక్టులో సందేహములను నిష్ణాతులైన సభ్యులెవరైనా నివృత్తి చేయవచ్చు. కేవలం అడ్మిన్ మాత్రమే స్పందించాల్సిన పనిలేదు.
- వివిధ మతాలు, కులాలు, రాజకీయ పార్టీలను కించపరిచేలా మరియు ప్రభుత్వ విధానాలను, నాయకులను విమర్శిస్తూ సందేశాలు, వ్యాఖ్యలు,ఫోటోలు పోస్ట్ చేయరాదు. ఇతరులు పంపే ఫార్వార్డింగ్ మెసేజ్లు సరైనవో కావో నిజ నిర్ధారణ చేసుకోకుండా మన గ్రూపులో ఫార్వార్డ్ చేయరాదు.
- సబ్జెక్టుకు సంబందించి మీరు గ్రూపులో షేర్ చేసే ప్రతీ ఫోటోకు, వీడియోకు వివరణ చేర్చవలెను.
- గ్రూపు నియమాలు పాటించని వారిని వెంటనే తొలగించుట జరుగును. దీనిపై అడ్మిన్ దే తుది నిర్ణయం.
- మీరు వాట్సాప్ నెంబరు మార్చుకున్నప్పుడు, గ్రూపును విడిచేటప్పుడు అడ్మిన్ కు తెలియపరచవలెను. లేనట్లయితే మరళా చేర్చే అవకాశాన్ని కోల్పోతారు.
- పదవీ విరమణ పొందినవారు, గ్రూపు నచ్చక గ్రూపును విడిచిపెట్టేవారు అడ్మిన్ కు తెలియపరిచి వైదొలగాలి. మరళా చేర్చకుండా ఉండేందుకు.

**9492146689** www.bestsocialteacher.com

**SAVE ADMIN NUMBER IN YOUR PHONE CONTANTS**

**FOR LATEST UPDATES IN SOCIAL STUDIES JOIN IN**

**BEST SOCIAL TEACHER**

**WHATSAPP GROUP**

TO JOIN IN GROUP SEND YOUR DETAILS TO

**GROUP ADMIN**

**KSV KRISHNA REDDY, GHM,**

**ZPHS, ETHAKOTA, EAST GODAVARI**

**ADMIN NO. 9492146689.**



సాంఘిక శాస్త్రం సమున్నతం

www.bestsocialteacher.com

www.bestsocialteacher.com

వార్షిక పరీక్షలు: 2022.

సాంఘిక శాస్త్రం

మాదిరి ప్రశ్నాపత్రం - I

(1)

గరిష్ఠ మార్కులు: 100

బ్లూప్రింట్

| క్ర.సం | విద్యా ప్రమాణాలు | ప్రశ్నల రకం | | | | ప్రశ్నల సంఖ్య | మార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| | | లక్ష్యాత్మక | అతిస్వల్ప | స్వల్ప | వ్యాసరూప | | |
| I | విషయావగాహన | 5+3=8 | 2+2=4 | 1+1=2 | 1+1=2 | 16 | 40 |
| II | ఇచ్చిన సమాచారాన్ని చదివి వ్యాఖ్యానించడం | - | 0+1=1 | - | 1+0=1 | 2 | 10 |
| III | సమాచార నైపుణ్యం | 1+2=3 | - | 0+1=1 | 0+1=1 | 5 | 15 |
| IV | సామాజిక అంశాలపై అవగాహన మరియు ప్రతిస్పందన | - | 1+0=1 | 1+1=2 | - | 3 | 10 |
| V | పటనైపుణ్యం | 1+0=1 | 0+1=1 | 1+0=1 | 1/1=1 | 4 | 15 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | - | 1+0=1 | 1+1=2 | - | 3 | 10 |
| | | 12 | 8 | 8 | 5 | 33 | 100. |

సూచనలు

1) 15 నిముషాలు ప్రశ్నాపత్రం చదువుటకు కేటాయించడం జరిగింది. అదనంగా 3:00 గంటల సమయం సమాధానములు రాయడానికి కేటాయించడం జరిగింది.

2) అన్ని ప్రశ్నలకు సమాధానములను ప్రత్యేక బుక్లెట్ లో రాయవలెను.

3) ప్రశ్నాపత్రంలో నాలుగు సెక్షన్లు కలవు.

4) నాల్గవ సెక్షను నందు అంతర్గత ఎంపిక ఉంటుంది



సెక్షను: I

1) ఏదైనా ప్రశ్నకు ఒకటికన్నా ఎక్కువసార్లు సమాధానములు రాసినచో మొదటగా రాసిన సమాధానం మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది.

2) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

3) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. 12×1=12

1. క్రింద ఇవ్వబడిన మొదటి జత ఆధారంగా రెండవ జతను పూర్తి చేయండి.

అతి తరుణ ముడుత పర్వతాలు : హిమాలయ పర్వతాలు

అతి పురాతన ముడుత పర్వతాలు: ?

2. ఈ క్రింది వాటిలో వస్తూత్పత్తి చేయని రంగం

1) ప్రాథమిక రంగం 2) ద్వితీయ రంగం 3) తృతీయరంగం

3. GDP ని విస్తరించి రాయండి?

4. భారతదేశంలో అధిక వర్షాలనిచ్చే ఋతువు.

5. తప్పుగా ఉన్న జతను గుర్తించండి.

1) అతిపెద్ద ద్వీపకల్ప నది - గోదావరి.

2) పగులు లోయ గుండా ప్రవహించే నది - నర్మద

3) పశ్చిమంగా ప్రవహించే జీవనది - గంగ

BEST SOCIAL TEACHER
BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689

www.bestsocialteacher.com



6. జతపరచండి.

1) మిత్ర రాజ్యాలు ( ) ఎ) జర్మనీ, ఇటలీ, జపాన్
2) అక్ష రాజ్యాలు ( ) బి) ఇండియా, ఇండోనేషియా, శ్రీలంక
3) అలీన దేశాలు ( ) సి) బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా.

7. ఈ క్రిందివారి పేర్లను కాలక్రమానుసారంగా రాయండి.
జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మొరార్జీ దేశాయ్, లాల్ బహదూర్ శాస్త్రి.

8. "గరీబీ హటావో" నినాదం ఇచ్చినవారు.

9. ఈ క్రింది పట్టిక ఆధారంగా ప్రశ్నకు సమాధానము వ్రాయుము.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవారంగం |
|---|---|---|---|
| 1972-73 | 74% | 11% | 15% |
| 2009-10 | 53% | 22% | 25% |


ప్రశ్న:- 1972-73 లో వ్యవసాయరంగంలో పనిచేస్తున్నవారి శాతం ఎంత? ఎందుకు?

10. క్రింద ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రశ్నకు జవాబు రాయండి.

యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం
పాలక పార్టీలు:- JKNC, TMC, AGP, CPI, DMK, MGP, సమాజ్‌వాదీ పార్టీ
మద్దతు ఇచ్చిన పార్టీ:- CPM

ప్రశ్న:- యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీలు ఏవి?

11. క్రింది చిత్రంలో ఉన్న వ్యక్తి తెలుగుదేశం పార్టీ స్థాపకుడు ఉన్నారు. అతని పేరేమి?





12. ఈ క్రింది భారతదేశ పటాన్ని చూసి ప్రశ్నకు జవాబు రాయండి.



ప్రశ్న:- పటం మధ్యగుండా పోతున్న రేఖ ఏది?

www.bestsocialteacher.com
BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689
సాంఘిక శాస్త్రం సమున్నతం

## సెక్షను:II

1) అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి. 8x2=16 (3)

2) ప్రతి ప్రశ్నకు <u>రెండు</u> మార్కులు

13 భారతదేశ భౌగోళిక స్వరూపాల పేర్లు రాయండి?

14 ఉత్పత్తి కారకాలేవి?

15 'సంకీర్ణ ప్రభుత్వం' అనగానేమి?

16 మొదటి, రెండు ప్రపంచ యుద్ధాలకు తక్షణ కారణాలేమిటి?

17 ఈ క్రింది పేరాను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి? లేదా వ్యాఖ్యానించండి?

యుద్ధంలో గెలిచిన వెంటనే "గరీబీ హటావో" అన్న జనాకర్షక నినాదంతో 1971 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ రికార్డు స్థాయిలో విజయం సాధించింది. దీనితో ఇందిరాగాంధికి ప్రజాదరణ మరింత పెరిగింది. ప్రతిపక్షం అన్నది దాదాపు లేకుండా పోయింది. ఆమె విమర్శకుల నోళ్లు మూతపడ్డాయి, ఆమె ప్రజల ప్రియతమ నేత అయ్యింది. ఆ తరువాత 1972లో రాష్ట్ర శాసనసభలకు జరిగిన ఎన్నికలలో ఇందిరాగాంధి ప్రజాదరణను ఆధారంగా చేసుకుని కాంగ్రెస్ మంచి ఫలితాలే పొందింది. ఇప్పుడు ఆమెకు పార్టీపైనా, పార్లమెంటుపైనా నియంత్రణ ఏర్పడింది. అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరాగాంధి అటు పార్టీలోనూ, ఇటు ప్రభుత్వంలోనూ అంచెలంచెలుగా అధికార కేంద్రీకరణ గావించింది.

ఎ) "గరీబీ హటావో" నినాదాన్ని ఇచ్చినవారెవరు?

బి) 1971 లో జరిగిన రెండు ప్రధాన సంఘటనలేవి?

18 "డబ్బుతో అన్ని వస్తువులు, సేవలు కొనలేము" - దీనితో మీరు ఏకీభవిస్తారా? ఎందుకు

19 ఈ క్రింది భారతదేశ పటాన్ని పరిశీలించి ప్రశ్నకు జవాబు రాయండి?




ప్రశ్న:- పక్క పటంలో చూపబడిన రెండు కేంద్ర పాలిత ప్రాంతాలేవి?



20 జనాభా నియంత్రణపై నినాదాలు రాయండి?

## సెక్షను:III

1) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

2) ప్రతి ప్రశ్నకు <u>నాలుగు</u> మార్కులు

21 భారతీయ వ్యవసాయాన్ని హిమాలయాలు ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి.

22 'పంచశీల' ఒడంబడిక అనగానేమి?

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689

www.bestsocialteacher.com


23 క్రింద ఇవ్వబడిన రాజకీయ పార్టీలను జాతీయ, ప్రాంతీయ పార్టీలుగా వర్గీకరించి పట్టిక తయారు చేయండి.

భారతీయ జనతాపార్టీ, కాంగ్రెసుపార్టీ, డి.ఎం.కె, తెలుగుదేశం పార్టీ, బహుజన సమాజ్‌వాదీ పార్టీ, సి.పి.ఐ, ఎ.జి.పి, టి.ఎం.సి, వై.యస్.ఆర్.సి.పి, సి.పి.ఐ(ఎం).

24 భూగోళం వేడెక్కడంలో శీతోష్ణస్థితిలో మార్పులు ఏవిధంగా కారణమవుతాయి? భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి కొన్ని చర్యలను సూచించండి. $AS_4$

25 పారిశ్రామికీకరణ ఆధునిక యుద్ధాలకు ఎలా దారి తీసింది?

26 భారతదేశ పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు జవాబులు రాయండి.




ఎ) పశ్చిమంగా ప్రవహిస్తున్న జీవనది ఏది?

బి) సింధునది యొక్క 5 ఉపనదులేవి?

సి) బంగ్లాదేశ్‌లో ఏ నదిని 'పద్మ' నదిగా పిలుస్తారు?

డి) పశ్చిమంగా ప్రవహిస్తున్న ద్వీపకల్ప నది ఏది?



27 నీటి పొదుపు గురించి నినాదాలు రాయండి?

28 యుద్ధాలను నివారించడం, శాంతిని నెలకొల్పడంపై నినాదాలు రాయండి?

సెక్షను : IV

29 పశ్చిమాన ఉన్న గుజరాత్‌లో కంటే అరుణాచల్ ప్రదేశ్‌లో సూర్యోదయం రెండు గంటలు ముందు అవుతుంది. కానీ గడియారాలు ఒకే సమయం చూపిస్తాయి. ఎందుకు?

(లేదా)

ఆడవాళ్ళు ఇంటి బయట పని చేయడానికి, లింగ వివక్షతకు మధ్యగల సంబంధం ఏమిటి?

30 ప్రపంచ యుద్ధాలలో జాతీయ రాజ్యాలు, జాతీయతా భావం యుద్ధ కాంక్షను ఎలా ప్రభావితం చేశాయి?

(లేదా)

రెండు ప్రపంచ యుద్ధాల ప్రభావాలను వివరించండి?

31 ఇద్దరు వ్యక్తులు వాదించుకోవటం మీరు వింటున్నారు: ఒకరు ప్రపంచీకరణ మన దేశ అభివృద్ధిని కుంటుపరిచిందని అంటున్నారు. మరొకరు భారతదేశం అభివృద్ధి చెందటానికి ప్రపంచీకరణ సహాయపడుతోందని అంటున్నారు. ఈ వాదనలకు మీరు ఎలా స్పందిస్తారు? AS,

(లేదా)

వ్యవసాయం, పరిశ్రమలు వంటి వివిధ సందర్భాలలో భూగర్భజలాల వినియోగాన్ని సమర్థించే, వ్యతిరేకించే వాదనలను పేర్కొనండి. $AS_2$

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689


32. ఈ క్రింది కాలక్రమ పట్టిక ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

| | |
|---|---|
| అత్యవసర పరిస్థితి ముగింపు, మొరార్జీ దేశాయి, చరణ్ సింగ్‌ల కింద జనతాపార్టీ ప్రభుత్వాల ఏర్పాటు | → 1977 |
| ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు | → 1980 |
| టిడిపి ఏర్పాటు | → 1982 |
| ఆపరేషన్ 'బ్లూస్టార్', ఇందిరాగాంధీ హత్య | → 1984 |
| పంజాబ్‌పై హెచ్ ఎస్ లాంగోవాల్‌తోనూ, అస్సాంపై ఏఏఎస్‌యుతోనూ రాజీవ్‌గాంధీ ఒప్పందాలు | → 1985 |
| మిజో నేషనల్ ఫ్రంట్‌తో ఒప్పందం | → 1986 |
| శ్రీలంకతో ఒప్పందం | → 1987 |
| వివి సింగ్, చంద్రశేఖర్‌లతో జనతాదళ్ ప్రభుత్వాల ఏర్పాటు | → 1989 |
| మండల కమిషన్ సిఫారసుల అమలుకు నిర్ణయం | → 1989 |
| రామజన్మభూమి రథయాత్ర | → 1990 |
| రాజీవ్‌గాంధీ హత్య, పివి నరసింహారావు ప్రధానమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం | → 1991 |
| ఆర్థిక సరళీకరణ విధానాలు | → 1990 |
| బాబ్రీ మస్జీద్ కూల్చివేత | → 1992 |
| దేవెగౌడ, ఐకె గుజ్రాల్‌లు ప్రధానమంత్రులుగా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం | → 1996 |
| ఏబి వాజ్‌పేయి నేతృత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం | → 1998 |

ఎ) రాజీవ్ గాంధీ ఎవరిచే ఎప్పుడు హత్య చేయబడ్డాడు?
బి) తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎవరు? ఏ సంవత్సరం?
సి) ఎమర్జెన్సీ ముగిసిన తరువాత భారత ప్రధాని పదవిని అలంకరించినవారు ఎవరు?
డి) "ఆపరేషన్ బ్లూస్టార్" కు బాధ్యులు ఎవరు?

(లేదా)

ఈ క్రింది గ్రాఫ్‌ను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.




1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)



BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689
www.bestsocialteacher.com

(6)

a) గ్రాఫ్ దేనిని చూపుతుంది?
b) త్రైపాక్షిక కూటమిలోని దేశాలేవి?
c) 1914 లో ఆయుధ పోటీ, యుద్ధ ఖర్చులు పెరగడానికి కారణమేమి?
d) త్రైపాక్షిక ఒప్పందం చేసుకున్న దేశాలేవి?

33 ఈ క్రింది అంశాలను భారతదేశ పటంలో గుర్తించండి?
1) ప్రపంచంలో అత్యంత ఎత్తైన పర్వత శిఖరం ఏది?
2) భారతదేశ ప్రధాన భూభాగపు దక్షిణ కొన.
3) భారతదేశ రాజధాని 4) కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం గల రాష్ట్రం



4) కుడంకుళం అణువిద్యుత్ కేంద్రం ఏ రాష్ట్రంలో కలదు.

(లేదా)

1) త్రిభుజాకారపు పీఠభూమి
2) ఖనిజ సంపదకు ప్రసిద్ధి గాంచిన పీఠభూమి.
3) ద్వీపకల్ప ప్రాంతంలో ఎత్తైన శిఖరం
4) భారతదేశపు పశ్చిమ కొన

(లేదా)

ఈ క్రింది అంశాలను ప్రపంచ పటంలో గుర్తించండి.
1) నాజీ పార్టీ స్థాపించబడిన దేశం
2) ప్రపంచ దేశాలను ఏలిన ఒక ద్వీప దేశం
3) కేంద్ర రాజ్యాలలో చేతులు కలిపిన ఆసియా దేశం
4) డాంజింగ్ ఓడరేవు గల దేశం ఏది?

(లేదా)

1) ఫాసిస్టు దేశం
2) భారతదేశంతో అతి పొడవైన సరిహద్దును కలిగిన దేశం
3) రెండు ఖండాలలో విస్తరించి ఉన్న దేశం ఏది
4) అధిక జనాభా గల దేశం

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689

www.bestsocialteacher.com

సాంఘిక శాస్త్రం సమున్నతం

www.bestsocialteacher.com

www.bestsocialteacher.com

## మాదిరి ప్రశ్నాపత్రం - 1 సమాధానములు



### సెక్షను : I

1. ఆరావళి పర్వతాలు
2. తృతీయ రంగం
3. స్థూల జాతీయోత్పత్తి
4. నైరుతి ఋతుపవనాలు.
5. పశ్చిమంగా ప్రవహించే జీవనది - గంగ
6. 1 - సి, 2 - ఎ, 3 - బి
7. జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, మొరార్జీ దేశాయ్.
8. శ్రీమతి ఇందిరాగాంధీ.
9. వ్యవసాయ రంగం. భారతదేశం ప్రధానంగా వ్యవసాయ దేశం కావడమే కారణం
10. JKNC, TMC, AGP, CPI, DMK, MGP, సమాజ్ వాదీ పార్టీ.
11. N.T. రామారావు.
12. భారతదేశం మధ్యగా పోవుచున్న రేఖ 'కర్కటరేఖ'.

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689

### సెక్షను : II

13. 1) హిమాలయ పర్వతాలు 2) ఉత్తర మైదానాలు 3) తీర మైదానాలు 4) ద్వీపకల్ప పీఠభూమి. 5) భారత దేశపు గొప్ప ఎడారి. 6) దీవులు
14. భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపనం
15. ఏ రాజకీయ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రానప్పుడు రెండు కన్నా ఎక్కువ పార్టీలు కలిసి ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని "సంకీర్ణ ప్రభుత్వం" అంటారు.
16. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం. - ఆస్ట్రియా యువరాజు ఫెర్డినాండ్ హత్య
రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం - పోలెండులోని డాంజింగ్ ఓడరేవుపై జర్మనీ దాడిచేయడం
17. 1) ఇందిరా గాంధీ గరీబీ హఠావో నినాదంతో ప్రజలను ఆకట్టుకోగలిగింది.
2) పాక్ తో యుద్ధంలోను పార్లమెంటు ఎన్నికలలోను ఇందిరాగాంధీ విజయం సాధించింది
18. i) డబ్బుతో ~~కాలుష్య~~ కాలుష్య రహిత వాతావరణాన్ని పొందలేము
ii) డబ్బుతో స్వేచ్ఛను, గౌరవాన్ని పొందలేము.
19. i) లడఖ్ ii) జమ్మూ & కాశ్మీరు.
20. 1) పరిమిత సంతానం - ప్రగతికి సోపానం
2) ఒకరు ముద్దు - ఇద్దరు వద్దు
3) జనాభా పెరుగుదల - వనరుల తగుదల
4) జనాభాను నియంత్రించు - భూమిని పరిరక్షించు
5) జనాభాను నియంత్రించు - పేదరికాన్ని నిర్మూలించు

### section : III

21. 1) హిమాలయ నదులు తెచ్చే సారవంతమైన మృత్తికలచే ఉత్తర మైదానాలు ఏర్పడ్డాయి.
2) హిమాలయ ~~నదులు~~ పర్వతాలు జీవనదులకు జన్మస్థానం
3) ఉత్తర మైదానాలకు కావలసిన సాగునీటిని హిమాలయ నదులు అందిస్తున్నాయి.
4) హిమాలయాలు మధ్య ఆసియా నుండి వీచే చలిగాలుల నుండి దేశాన్ని రక్షిస్తున్నాయి.
5) బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణానికి హిమాలయాలు అనుకూలమైనవి.
6) వరి, గోధుమలు చాలావరకు మైదాన ప్రాంతంలోనే పండుతున్నాయి.

సాంఘిక శాస్త్రం సమున్నతం

7) ఉత్తర మైదానాలలో వేసవి కాలంలో వర్షాలకు హిమాలయాలు దోహదం చేస్తున్నాయి.

8) హిమాలయాలు భారతదేశాన్ని వెచ్చగా ఉంచి వివిధ రకాల పంటలు పండించడానికి సహాయపడుతున్నాయి.

22 భారత చైనాల మధ్య 5 సూత్రాలతో కూడిన శాంతియుత ఒప్పందమే "పంచశీల ఒప్పందం".

ఐదు సూత్రాలు:

1) ఒకరి సార్వభౌమాధికారాన్ని మరొకరు గౌరవించాలి.
2) ఒకరి అంతర్గత విషయాలలో మరొకరు జోక్యం చేసుకోరాదు.
3) పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలి.
4) ఉమ్మడి ప్రయోజనాల కొరకు సహకరించాలి.
5) దురాక్రమణలకు పాల్పడరాదు.



23

| జాతీయ పార్టీలు | ప్రాంతీయ పార్టీలు |
|---|---|
| భారతీయ జనతాపార్టీ, సిపిఐ, సిపిఐ(ఎం), టిఎంసి, బియస్పి, ఎన్సిపి, కాంగ్రెసుపార్టీ | తెలుగుదేశం పార్టీ, డిఎంకె, ఎజిపి, వైయస్ఆర్ సిపి. |

24 1) అధిక జనాభా, పారిశ్రామికీకరణ, అడవుల నిర్మూలన వలన శీతోష్ణస్థితిలో వేగంగా మార్పులు సంభవిస్తాయి.

2) శీతోష్ణస్థితిలో హఠాత్తుగా మార్పు రావడంతో భూగోళం వేడెక్కుతుంది.

భూగోళం వేడెక్కడాన్ని తగ్గించడానికి సూచనలు

1) అధిక జనాభాను నియంత్రించాలి.
2) చెట్లను/ అడవులను పెంచాలి
3) అతిగా గనుల తవ్వకాన్ని తగ్గించాలి
4) పరిశ్రామికీకరణను నియంత్రించాలి.
5) ప్రజా రవాణాను ప్రోత్సహించాలి.
6) రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలి.

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689

25 1) పారిశ్రామిక దేశాల ముడిసరుకులు, మార్కెట్లు అవసరమయ్యాయి.

2) ముడి సరుకులు, మార్కెట్ల కోసం ఈ దేశాలు పోటీ పడ్డాయి. ఇది సామ్రాజ్యవాదానికి దారి తీసింది. ఈ దేశాలు వలస రాజ్యాలను ఏర్పాటు చేశాయి.

3) జర్మనీ, ఇటలీ వంటి దేశాలు కాలనీలను(వలస రాజ్యాలను) పునర్విభజించాలని వాంఛించాయి

4) ఈ పోటీ, శత్రుత్వమే ప్రపంచ యుద్ధాలకు దారితీశాయి.

26 ఎ) సింధునది

బి) సట్లేజ్, జీలం, చీనాబ్, రావి, బియాస్

సి) గంగ నది

డి) తపతి నది

27 1) నీటిని పొదుపు చేయి, అది నిన్ను రక్షిస్తుంది

2) నీరు లేనిదే భవిష్యత్తు లేదు

3) స్వచ్ఛమైన నీరు - దృఢమైన ఆరోగ్యం

4) నీరు లేనిదే నారు లేదు

5) నేటి వర్షపు చినుకు భవిష్యత్తు తరాలకు మదుపు

www.bestsocialteacher.com
www.bestsocialteacher.com
సాంఘిక శాస్త్రం సమున్నతం

www.bestsocialteacher.com



6) జలమే జీవనాధారం



28 1) యుద్ధం విధ్వంసం- శాంతి నిర్మాణం
2) యుద్ధాలను నివారించండి, శాంతిని పెంపొందించండి
3) యుద్ధం ద్వేషాన్ని పెంచుతుంది, శాంతి ప్రేమను పంచుతుంది.
4) శాంతికి స్వాగతం పలకండి- ఆయుధాలకు వీడ్కోలు చెప్పండి
5) యుద్ధం ఖరీదైనది - శాంతి వెలకట్టలేనిది.
6) యుద్ధం దెయ్యమైతే శాంతి దేవదూత
7) యుద్ధం వినాశనానికి పునాది, శాంతి అభివృద్ధికి సోపానం
8) యుద్ధాన్ని ఆపు- శాంతిని ఆరంభించు.

## Section : IV

29 1) పశ్చిమాన ఉన్న గుజరాత్‌లో కంటే తూర్పున ఉన్న అరుణాచల్ ప్రదేశ్‌లో రెండు గంటలు ముందుగా సూర్యోదయం అవుతుంది.
2) అరుణాచల్ ప్రదేశ్, గుజరాత్ మధ్య 30 రేఖాంశాలు ఉన్నవి.
3) 30° × 4 ని॥ = 120 ని॥ తేడా రెండు గంటలు అందువల్ల రెండు గంటల వ్యత్యాసం ఉంది.
4) సమయంలో వ్యత్యాసం వల్ల ఏర్పడిన గందరగోళాన్ని నివారించడానికి ఒక ప్రామాణిక కాలం ఉండాలి.
5) 82½° తూర్పు రేఖాంశం భారతదేశం మధ్యగా పోతున్నది.
6) 82½° తూర్పు రేఖాంశాన్ని భారత ప్రామాణిక రేఖాంశంగా నిర్ధారించారు.
7) అన్ని రాష్ట్రాలు భారత ప్రామాణిక కాలాన్ని అనుసరిస్తాయి.
8) అందువలన అన్ని గడియారాలు ఒకే సమయాన్ని సూచిస్తాయి.

(లేదా)

1) పని ప్రదేశాలలో లింగ వివక్ష సర్వసాధారణం
2) ఆధునిక సంస్థలలో లింగ వివక్షకు ఆస్కారం ఎక్కువ.
3) మహిళలు తమ వృత్తిలో లింగవివక్షను ఎదుర్కొంటున్నారు.
4) మహిళలు, పురుషుల కన్నా తక్కువ సామర్థ్యం కలిగినవారు అని సాధారణ భావన
5) వేతన స్థాయిలో కూడా వ్యత్యాసం ఉంది.
6) శ్రామిక మహిళలు, లింగ వివక్ష మధ్య విలోమ సంబంధం కలిగి ఉంది.
7) సమాజంలో మహిళల పాత్ర నామమాత్రం.
8) ఏది ఏమైనా మహిళలు సమాజంలో భాగస్వాములుగా ఉన్నారు.

30 1) 'జాతీయవాదం' ఒక సానుకూల ప్రేరణ
2) జాతీయవాదం, జాతీయ రాజ్యాల ఏర్పాటుకు పునాది
3) క్రమంగా జాతీయ రాజ్యాల ఏర్పాటు దురహంకారానికి దారితీశాయి
4) జాతీయ రాజ్యాలు తమపట్ల గర్వం, పొరుగు దేశాల పట్ల ద్వేషాన్ని సృష్టించాయి.
5) నాజీలు ఇతర యూరోపా రాజ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేశారు.
6) ఈ సంఘటనలు యుద్ధాలకు దారి తీశాయి.
7) ఇటలీ, జర్మనీల దురహంకార పూరిత జాతీయవాదం ప్రపంచ యుద్ధాలకు కారణమయ్యాయి.
8) కనుక, జాతీయవాదం అనే భావన ప్రపంచ యుద్ధాలకు దారితీశాయి.

(లేదా)

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689
www.bestsocialteacher.com



1) ప్రపంచ యుద్ధాలు సమాజంపై దీర్ఘకాలిక ప్రభావం చూపాయి.
2) యుద్ధ ఫలితాలలో అతి ప్రధానమైనది యుద్ధ మరణాలు
3) మొదటి ప్రపంచ యుద్ధంలో 10 మిలియన్ల మంది మరణించగా రెండవ ప్రపంచ యుద్ధంలో 20-25 మిలియన్ల మంది మరణించారు.
4) రెండు ప్రపంచ యుద్ధాలు అప్రజాస్వామిక ప్రభుత్వాలను నెలకొల్పాయి.
5) మొదటి ప్రపంచ యుద్ధం తరువాత జర్మనీ, ఆస్ట్రియా, రష్యా సామ్రాజ్యాలు అంతమయ్యాయి.
6) ఒట్టోమాన్ సామ్రాజ్యం ప్రజాస్వామ్య, లౌకిక రాజ్యంగా అవతరించింది.
7) మొదటి ప్రపంచ యుద్ధానంతరం 'నానాజాతి సమితి' అనే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటయింది.
8) రెండవ ప్రపంచ యుద్ధానంతరం 'ఐరాస' అనే అంతర్జాతీయ సంస్థ ఏర్పాటయింది
9) రెండవ ప్రపంచ యుద్ధానంతరం వందలకొద్దీ దేశాలు స్వాతంత్ర్యం పొందాయి.

31) సానుకూల ప్రభావాలు

1) సేవలు, వస్తువుల వాణిజ్యం వృద్ధి చెందుతుంది.
2) ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.
3) విదేశీ పెట్టుబడులు ప్రవహిస్తాయి.
4) దేశాల మధ్య సాంకేతిక పరిజ్ఞానం పంచుకోబడతాయి.

BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689

ప్రతికూల ప్రభావాలు:

1) నైపుణ్యం లేని కార్మికులకు ఉపాధి లభించదు.
2) దేశంలో ఆర్థిక అసమానతలు ఎక్కువవుతాయి.
3) విదేశీ వస్తువులతో పోటీ పడలేక దేశీయ కంపెనీలు మూతపడతాయి.
4) పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది

నా అభిప్రాయం:- ప్రపంచీకరణను నేను సమర్థిస్తాను, ఎందుకనగా దేశాల మధ్య సంస్కృతి విస్తరిస్తుంది. మరియు నాణ్యమైన వస్తువులు లభిస్తాయి.

(లేదా)

* భారతదేశంలో వ్యవసాయానికి, పరిశ్రమలకు భూగర్భ జలాలే ప్రధాన వనరు.
* భూగర్భ జలాల వినియోగాన్ని సమర్థించే వాదనలు

1) సాగునీటికి అతి ప్రధాన వనరు భూగర్భజలాలు.
2) 90% సాగునీరు భూగర్భ జలాలే అందిస్తున్నాయి.
3) కాబట్టి దేశాభివృద్ధికి, భూగర్భజలాలను వినియోగించడం తప్పనిసరి.

భూగర్భ జలాల వినియోగాన్ని వ్యతిరేకించే వాదనలు

1) భూగర్భజలాలను అతిగా వినియోగించడం వల్ల భూగర్భ జల మట్టం తగ్గిపోతుంది.
2) బోరుబావులను లోతుగా తవ్వడం వలన, అతిగా తోడివేయడం వలన భూగర్భ జలాలు అంతరించి పోతాయి.
3) భూగర్భ జలాలను లోతులనుండి తోడడంతో నీటి నాణ్యత తగ్గిపోతుంది

భూగర్భ జలాలను పెంచే మార్గాలు

1) బోరుబావులను తాగునీటికోసం మాత్రమే తవ్వాలి.

www.bestsocialteacher.com


2) అధికంగా నీరు అవసరమైన పంటలను నిషేధించాలి 3) చెట్లను పెంచాలి.


32 1) రాజీవ్ గాంధీ 1991లో LTTE తీవ్రవాదుల చేతిలో హత్యకు గురయ్యాడు.
2) నందమూరి తారక రామారావు 1982లో తెలుగుదేశం పార్టీని ప్రారంభించాడు
3) 1977లో అత్యవసర పరిస్థితి ముగిశాక మొరార్జీ దేశాయ్ భారతదేశ ప్రధాని అయ్యారు.
4) "ఆపరేషన్ బ్లూ స్టార్" కు బాధ్యురాలు శ్రీమతి ఇందిరాగాంధీ.

(లేదా)

1) రేఖాచిత్రం జర్మనీ, ఇటలీ, ఆస్ట్రియా-హంగరీ, బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా దేశాల యుద్ధ/సైనిక ఖర్చులను తెలుపుతుంది.
2) జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, ఇటలీ
3) 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం కావడంతో సైనిక ఖర్చులు పెరిగాయి.
4) బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా.

33








BEST SOCIAL TEACHER
WHATSAPP GROUP
9492146689

www.bestsocialteacher.com

సాంఘిక శాస్త్రం సమున్నతం


**BEST SOCIAL TEACHER**
**WHATSAPP GROUP**
**9492146689**






(లేదా)

www.bestsocialteacher.com




సాంఘిక శాస్త్రం సమున్నతం

## VISIT BEST SOCIAL TEACHER WEBSITE DEDICATED FOR EXCELLENCE IN SOCIAL STUDIES



**Click on** this underlined weblink క్రింద గీత గీయబడిన వెబ్ లింక్ పై

**క్లిక్** చేయండి. మీకు నచ్చిన pdf డౌన్లోడ్ చేసుకోండి.

www.bestsocialteacher.com

డైలీ టెస్ట్ ల కోసం TM/EM link

https://www.bestsocialteacher.com/daily-test-for-x-class

డైలీ టెస్ట్ ల సమాధానాల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/key-for-daily-tests

పదవ తరగతి పరీక్షా పత్రాల బ్లూ ప్రింట్ కోసం, వివరణ వీడియో కోసం TM/EM

https://www.bestsocialteacher.com/ssc-new-blue-print-social-studies-a

పదవ తరగతి సోషల్ స్టడీస్ మెటీరియల్స్ కోసం TM/EM

https://www.bestsocialteacher.com/materials-of-all-classes

చాప్టర్ల వారీగా ఇంపార్టెంట్ ప్రశ్నల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/chapter-wise-imp-questions-10-th-cl

మ్యాపింగ్ స్కిల్స్ కోసం TM/EM vedios

https://www.bestsocialteacher.com/mapping-skills

సోషల్ బిట్ బ్యాంకుల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/bit-banks

సమాచార నైపుణ్యాల కోసం TM/EM

https://www.bestsocialteacher.com/information-skills

సోషల్ స్టడీస్ లో విద్యార్థులకు వచ్చే సందేశాల కోసం

https://www.bestsocialteacher.com/doubts-in-social-studies

సప్తగిరి చానల్ సాంఘిక శాస్త్ర విద్యామృతం వీడియోల కోసం

https://www.bestsocialteacher.com/saptagiri-vidyamrutham-social-studi

www.bestsocialteacher.com

# All the best for your exams

www.bestsocialteacher.com